నిర్వాసితులను గోడు చెప్పకోనివ్వడం లేదు

భూనిర్వాసితులతో కలిసి వస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

- నిరసన చేపట్టకుండా ఎన్టీపీసీ దౌర్జన్యం
- నవంబర్ 4న దీక్ష
- రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

జ్యోతినగర్, అక్టోబర్ 28: ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల అభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు తమ గోడును చెప్పుకునేందుకు కూడా అవకాశమివ్వకుండా, యాజమాన్యం భూనిర్వాసితులను పోలీసులతో దౌర్జన్యంగా అరెస్టు చేయించిందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు. ఎన్టీపీసీ ప్రభావిత గ్రామా ల అభివృద్ధిపై నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ భూ నిర్వాసితులు సోమవారం ఎన్టీపీసీ నెంబర్వన్ గేట్వద్ద వంటవార్పు చేపట్టారు. వారికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, ఇద్దరు కార్పొరేటర్లతో పాటు పలువురు నాయకులు రాగా, పోలీసులు వారిని అరెస్ట్ చేసి ఎన్టీపీసీ ఠాణాకు తరలించారు. అనంతరం పోలీస్టేషన్ ఆవరణలో కోరుకంటి చందర్ మాట్లాడారు. ప్రభావిత గ్రామాలకు ఎన్టీపీసీ తాగునీరు, రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు, ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. చేసిన అభివృద్ధి ఏమి టో చెప్పాలని నిర్వాసితులు ఎన్టీపీసీ గేటు వద్దకు వెళ్లితే యాజమాన్యం అరెస్టు చేయించిందని మండి పడ్డారు. భూ నిర్వాసితులకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. వచ్చే నెల 4న భూ నిర్వాసితుల పక్షాన బీఆర్ఎస్ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఎన్టీపీసీ భూ నిర్వాసితులకు ఇచ్చిన ఉద్యోగాలు ఎన్ని, ఎంతమందికి ఉపాధి కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభావిత గ్రామాలకు చేసిన అభివృద్ధి ఏమిటి ? సీఎస్ఆర్ నిధులు ఎంత వరకు ఉపయోగించారో బహిరంగ విచారణకు రావాలని యాజమాన్యానికి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, నాయకులు బుర్ర శంకర్‌గౌడ్, ఈదునూరి శంకర్, పర్వతాలు, వీరాలాల్, కేవీ చందు, మహేందర్‌రెడ్డి, ఆనంద్, శ్రీనివాస్, వొల్లాల మల్లేశం, ధరణి పోశం, కుమ్మరి శారద, నస్పూరి నాగమ్మ, బండారి పుష్ప, బుర్ర వనజి, విజయ ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ నీలకొండ యాదగిరి, S/o. బక్కయ్య, వయస్సు. 51 సం.లు, Occ: బిజినెస్, రాగినేడు H/o. కుర్మపల్లి గ్రామం, కోడ్ నెంబరు. 2016005) యందలి ఏ.సి. షీట్ కప్పు ఇల్లు నెంబరు 9-112 A2, విస్తీర్ణము. 208.89 చ.గజములు సరియగు 174.72 చ.మీ, గల స్థలములో (10) సం॥ల క్రితం నిర్మించబడిన 382.72 చ॥అడుగుల ఏ.సి షీట్ ఇంటికి హద్దులు, లో కల ఈ హద్దులు.

ఉత్తరం: వానరాసి కిష్టయ్య గారి ఖాళీస్థలం
దక్షిణం: గౌరవేని శంకర్ గారి ఖాళీస్థలం
తూర్పు: దానము చేసిన వారి ఖాళీస్థలం
పడమర: రోడ్డు

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్షయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (3) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1.వాసవికాలనీ,కరీంనగర్ సెల్: 9849331558

ప్రజావాణికి 16 దరఖాస్తులు

పెద్దపల్లి, అక్టోబర్28: ప్రజావాణికి 16 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

3న సమ్మేళనం

ముత్తారం, అక్టోబర్ 28: నవంబర్ 3న పెద్దపల్లిలోని బంధంపల్లిలో నిర్వహించనున్న మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. ముత్తారం మండల కేంద్రంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక్కడ దర్యాపూర్ మాజీ సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాస్, షేరు స్వామి, గాండ్ల మధు, కోటి, సంపత్, నిమ్మతి రమేశ్, రాగుల రవీందర్ పాల్గొన్నారు.

నాగారంలో దంపతుల ఆత్మహత్య

మంథని రూరల్, అక్టోబర్ 28: నాగారంలో దంపతులిద్దరు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బొడిగె శంకర్(50), పద్మ (45) దంపతులు ఇద్దరు కూతుళ్లు. శంకర్ కల్లు గీత వృత్తితో పాటు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కూతుళ్లకు వివాహాలు సైతం చేశాడు. కొద్ది రోజులుగా పద్మ అనారోగ్యంతో బాధపడుతున్నది. దీంతో దంపతులిద్దరూ మానసికంగా ఆందోళన చెందుతున్నారు. సోమవారం ఇంట్లో ఎవరు లేని సమ యంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. భార్య భర్తలిద్దరూ ఒకేసారి ఆత్మహత్య చేసుకోవడం విషాదం నింపింది.

చైతన్యవంతులు కావాలి

ప్రమాణం చేయిస్తున్న నాయకులు

ధర్మారం,అక్టోబర్28: బీసీ సామాజిక వర్గంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న మున్నూరు కాపులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పిలుపునిచ్చారు. ధర్మారంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాలులో సోమవారం మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ప్రమాణ స్వీకారం, సంఘంలో సభ్యత్వం ఉన్నవారికి బీమా చెక్కులను పంపిణీ చేశారు. మండలాధ్యక్షుడిగా తన్నీరు రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా కొత్త మోహన్,కోశాధికారిగా అడువాల రవి, సభ్యులతో ప్రమాణం చేయించారు. అంతకు ముందు పాత బస్టాండ్ నుంచి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో దేవయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర నాయకుడు సోమారపు అరుణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జేవీఆర్, బాదినేని రాజేందర్, యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్, నాయకులు సాయిని కుమార్, మల్క రామస్వామి, సత్యనారాయణ, శ్రీనివాస్, ఎలువాక రాజయ్య, మిట్ట తిరుపతి, కుంటూరు ప్రతాప్,రాచూరి శ్రీధర్, ఆవుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజ్య పురస్కార్‌కి గాయత్రీ విద్యానికేతన్ గైడ్స్

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 28 : ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల గోదావరిఖనిలో జరిగిన తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ ఫర్ గైడ్స్‌లో పెద్దపల్లి గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థినులు (గైడ్స్) ప్రతిభ చూపి రాజ్య పురస్కార్‌కు అర్హత సాధించినట్లు విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి ఠాణాలో విద్యార్థినులు స్రవంతి. వెన్నెల, సాత్విక, శ్రీజ, శ్రీహర్ష, ఆదిబాలను ఏసీపీ గజ్జి కృష్ణ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇక్కడ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, రజియొద్దీన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED PLOTS

★Plots Required: WANTED PLOTS & ACRE'S OF LANDS: SHAMEERPET, VIDHARBA ALIYABAD, INDUS PARK, CELEBRITY HOMES MY SPACE, GAYATRI LAYOUT THUMKUNTA, ORIJITHA LAYOUT, SILENT WORLD, S.N.R. LAYOUT, THIMMAIAPALLY, BOLLARAM AND NEAR BY CONTACT: 9949922669
NTK-335008

కావలెను

★కరీంనగర్ ప్రశాంత్‌నగర్ లోని హిమాలయ మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు డ్రైవర్లు మరియు హెల్పర్లు (M/F) కావలెను. భోజనం+వసతి కల్పించబడును. సంప్ర॥ సెల్: 7981054327, 7093413912
NTK-335404

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008289703.
KNR-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

- రాష్ట్ర ఐటీ శాఖ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంథని : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని/మంథని రూరల్, అక్టోబర్ 28: మంథని ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయటానికి పర్యాటక శాఖ ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. మంథని ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో ఎన్టీపీసీ సౌజన్యంతో రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంథని ప్రాంతానికి అనేక ప్రభుత్వ విద్యా సంస్థలను తీసుకువచ్చిన ఘనత తనదేనన్నారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా సంస్థలను తీసుకు వచ్చి సరస్వతీ నిలయంగా తీర్చిద్దిడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో టూరిజం శాఖ కమిషనర్ ప్రకాశ్‌రెడ్డి, ఎన్టీపీసీ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ కదిరే రాజన్‌పాండే, జిల్లా ఆదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్, తహసీల్దార్ రాజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు నక్క నాగేంద్ర, వీకే. రవి, ఐయిలి ప్రసాద్, వొడ్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథనిలోని ఏఎంసీ కార్యాలయ యార్డులో, ఎక్లాస్‌పూర్‌లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను, అదే గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మరో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు వొడ్నాల శ్రీనివాస్, జనగామ నర్సింగారావు, వీకే. రవి, చొప్పరి సదానందం, కొత్త శ్రీనివాస్, చెన్నవేన సదానందం, పెంద్రి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రామగిరి ఖిల్లాకు రూ.5 కోట్లు

రామగిరి, అక్టోబర్ 28: సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని, రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేం దుకు రూ.5 కోట్లు కేటాయించినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈమేరకు ఆర్జీ-3 జీఎం కార్యాలయం సమీపంలో 9 హెక్టార్ల విస్తీర్ణంలో రూ.3.56 కోట్ల వ్యయంతో నిర్మించ నున్న ఏకో పార్కుకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామగిరి ఖిల్లా అభివృద్ధికి రూ.5 కోట్లు, గౌతమేశ్వర ఆలయ ఘాట్ కోసం రూ.2 కోట్లు, ఎల్.మడుగు ఏకో టూరిజంకు రూ.7 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గోదావరిఖని లోని సిమ్స్ కళాశాలలో 7శాతం సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు వచ్చేలా ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన క్రెచ్ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ, రామచంద్రా రెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ఎస్ఓటు జీఎం రఘు పతి, సత్యనారాయణ, ఇంజనీర్ విజయశేఖర్ బాబు, ఫైనాన్స్ అధికారి శ్రీనివాసులు, సివిల్ అధికారి రాజేంద్రకుమార్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, కళ్యాణ్, చంద్రశేఖర్, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి,ఐలయ్య, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఖని స్టేడియం అభివృద్ధికి కృషి

కోల్‌సిటీ, అక్టోబర్ 28: గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని నిశ్చయించుకున్నామని, స్పోర్ట్స్ యూని వర్సిటీ నిర్మాణానికి ఇటీవలే సింగరేణి సంస్థ సీఎండీతో కలిసి చర్చించానని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ సింగరేణి స్టేడియంలో సోమవారం రాత్రి ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అండర్-17 వాలీబాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌తో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు పోటీలను ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబును సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్‌తోపాటు పలువురు సన్మానించారు. కార్యక్రమంలో రామగుండం సీపీ శ్రీనివాసులు, కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం లలిత్‌కుమార్, కార్పొరేటర్లు పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్, మహంకాళి స్వామి, ముస్తఫా, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, ఎంఈవో, వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్28: విధినిర్వహణలో అసాంఘిక శక్తుల చేతిలో నేలకొరిగిన అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని రామగుండం సీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. పెద్దపల్లి పోలీస్ సబ్-డివిజన్ పరిధిలో డీసీపీ డాక్టర్ చేతన, ఏసీపీ కృష్ణ నేతృత్వంలో పెద్దపల్లి ఠాణాలో సోమవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, సీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. దాదాపు 519 మంది రక్తదానం చేయగా వారిని అభినందించారు. ఇక్కడ సీఐలు ప్రవీణ్ కుమార్, బర్ల అనిల్‌కుమార్, సుబ్బారెడ్డి, ఎస్ఐలు లక్ష్మణరావు, స్వామి, వెంకటేశ్, వెంకట కృష్ణ, విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

కమిషనరేట్‌లో ఓపెన్‌హౌజ్

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 28: పోలీసు అమరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా రామగుండం పోలీసు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో సీపీ ఎం శ్రీనివాస్ సోమవారం ఓపెన్‌హౌస్ కార్యక్రమం ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులతో పాటు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన దాదాపు వెయ్యి మంది ఓపెన్‌హౌస్‌లో పాల్గొన్నారు. సీపీ వారికి పోలీసు ఆయుధాల వినియోగం, బాంబు డిస్పోజల్ టీమ్ పరికరాలు, పోలీసు చట్టాలు, షీటీమ్స్, భరోసా సెంటర్స్, కమ్యూనికేషన్ విధానం, ఫింగర్‌ప్రింట్ల ఉపయోగాల గురించి వివరించారు. డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ దామోదర్, సంపత్, మల్లేశం, ఆర్ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు

ఇల్లు చేరే లోపే కానరాని లోకాలకు..

- వివాహితను బలిగొన్న లారీ..
- భర్త, ఇద్దరు కుమారులకు గాయాలు.. దవాఖానకు తరలింపు
- మృతదేహంతో రోడ్డుపై బైఠాయించిన బంధువులు

రోడ్డుపై బైఠాయించిన మృతురాలి బంధువులు

మంథని రూరల్, అక్టోబర్ 28: మరికొద్ది నిమిషాల్లో ఇల్లు చేరే లోపే ఓ వివాహిత కానరాని లోకాలకు వెళ్లింది. తల్లిగారింటికి వెళ్లి తిరిగి భర్త, ఇద్దరు కుమారులతో సంతోషంగా మాట్లాడుకుంటూ ద్విచక్ర వాహనంపై వస్తున్న వివాహితను లారీ యమ పాశంలా మారి బలిగొన్న సంఘటన మంథని మండలం ఎక్లాస్‌పూర్ గాడుదలగండి గుట్టపై సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంథని మండలం అడవిసోమన్‌పల్లికి చెందిన సెగ్గెం శైలజ(24) ఆమె భర్త రాహుల్, ఇద్దరు కవల పిల్లలతో కలిసి తల్లిగారి ఇల్లైన వేలాల గ్రామానికి వెళ్లింది. సోమవారం తిరిగి భర్త, కుమారులతో కలిసి బైక్‌పై అడవిసోమన్‌పల్లికి బయలుదేరారు. ఎక్లాస్‌పూర్ గాడుదల గండి గుట్టపైకి ఎక్కిన తరువాత వెనుక నుంచి వస్తున్న లారీ బైక్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. బైక్‌పై వెనుక కూర్చున్న శైలజ లారీకి చిక్కుకొని ఒక్కసారి కింద పడి పోవడంతో తలకు బలమైన గాయమై అక్కడిక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదంలో రాహుల్, ఇద్దరు కుమారులకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రాహుల్‌కు స్థానికంగా చికిత్స చేయించడంతో పాటు ఇద్దరు కుమారులను గోదావరిఖనికి తరలించారు. శైలజ మృతిపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంథని-కాటారం ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఇసుక లారీలు అక్రమంగా నడుస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ రమేశ్ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చి ఆందోళనను విరమింప చేశారు. పోస్టుమార్టం కోసం శైలజ మృతదేహాన్ని మంథనికి తరలించారు.

రైతు సంక్షేమమే ధేయ్యం

సుల్తానాబాద్‌రూరల్, అక్టోబర్ 28: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధేయ్యమని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. కాట్నపల్లి, కోమండ్లపల్లి, నీరుకుళ్ల, గట్టెపల్లి, కదంబాపూర్, పూసాల, శాస్త్రీనగర్‌లతో పాటు పలు గ్రామాల్లో సుల్తానాబాద్ పీఏసీఏఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయరమణరావు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి-రాజమల్లు, విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు మినుపాల ప్రకాశ్‌రావు, కల్లెపల్లి జానీ, చిలుక సతీశ్, సతీశ్ రావు, కల్వల శ్రీనివాస్, ఉస్తేం గణేశ్, అబ్బయ్యగౌడ్, మహేందర్, అనందరావు, శేఖర్, చంద్రయ్య, విజేందర్, తిరుపతి, సీఈవో సంతోష్ ఉన్నారు.

ఓదెల, అక్టోబర్ 28: గుండ్లపల్లి, పిట్టల ఎల్లయ్యపల్లె, మడక, శానగొండ, భీమరపల్లిలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయరమణారావు సోమవారం ప్రారంభించారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, నాయకులు పిట్టల రవి, పిట్టల కొమురయ్య, పుప్పాల శంకర్, నిరంజన్‌రెడ్డి, గుండేటి ఐలయ్య యాదవ్, చొప్పరి రాజయ్య, ఉడిగ సదయ్య, ఏపీఎం లతా మంగేశ్వరి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

పాలకుర్తి,అక్టోబర్28: కుక్కలగూడూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సోమవారం ప్రారంభించారు. ఇక్కడ ఎంపీడీవో శశికళ, నాయకులు, మాజీసర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కల్లుమండువాలో గీతకార్మికులతో ఎమ్మెల్యే

కుక్కలగూడూర్ బండలవాగు కల్లుమండువా వద్ద గీత కార్మికులతో కలిసి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కాటమయ్యకిట్ల పంపిణీపై చర్చించారు. గీతకార్మికులకు సముచిత గౌరవం దక్కేలా కృషి చేస్తున్నామని, కుక్కలగూడూర్‌లో గీతకార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

ఓసీపీ-1 ఉద్యోగులకు సిల్వర్ కాయిన్ ఇవ్వాలి

సీఎండీకి టీబీజీకేఎస్ వినతి

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 28: ఆర్జీ-2 పరిధిలో ఓసీపీ-1లో ఉత్పత్తి ప్రారంభించి 50 యేళ్లు పూర్తయి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా కార్మికుల శ్రమకు గుర్తుగా 50 గ్రాముల సిల్వర్ కాయిన్‌లు బహుమానంగా ఇవ్వాలని అలాగే ఆఫ్ లోడింగ్ విధానం నివారణకు సహకరించాలని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య కోరారు. ఈమేరకు సోమవారం సింగరేణి సీఎండీకి వినతి పత్రం అందజేశారు.

పెద్దపల్లి అదనపు కలెక్టర్‌గా వేణు

అదనపు కలెక్టర్ డీ వేణు

పెద్దపల్లి, అక్టోబర్28: జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ కుమ్రం భీం ఆసిఫాబాద్‌కు బదిలీ అయ్యారు. అక్కడి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డీ వేణును పెద్దపల్లికి బదిలీ చేస్తూ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మంథని ఆర్డీవోగా సురేశ్

మంథని, అక్టోబర్ 28: మంథని ఆర్డీవోగా కాశబోయిన సురేశ్‌ను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వెయింటింగ్‌లో ఉన్న సురేశ్‌ను మంథని ఆర్డీవోగా నియమించారు. మంథనిలో ఆర్డీవోగా విధులు నిర్వహించిన హనుమానాయక్‌ను పలు ఆరోపణలపై కలెక్టర్ ప్రభుత్వానికి సరెండర్ చేయడంతో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య ఇన్‌చార్జి ఆర్డీవోగా వ్యవహరించారు.

ఈజీఎస్‌లో అవకతవకలు

ధర్మారం, అక్టోబర్28 ఉపాధిహామీలో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు.డీఆర్డీవో రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం సామాజిక తనిఖీ సభ నిర్వహించారు. మండలంలో 2023 ఏప్రిల్1 నుంచి 2024 మార్చి 31 వరకు ఉపాధి హామీలో రూ.10.40 కోట్ల విలువైన పనులు చేపట్టారు. వీటిపై డీఆర్పీలు, బీఆర్పీలు గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీల ద్వారా నివేదికలను తయారు చేసి అధికారులకు సమర్పించారు. కూలీల హాజరు విషయంలో టెక్నికల్ అసిస్టెంట్లు అవకతవకలకు పాల్పడినట్లు వెల్లడైంది. కూలీలకు వెళ్లాల్సిన రూ.54 వేలను వారి ఖాతా ల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డీఆర్డీఏ ఏపీడీ సత్యనారాయణ, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారులు కొమురయ్య, గణేష్, అంబుడ్స్‌మెన్ శరత్, క్వాలిటీ కంట్రోల్ అధికారి హరి కృష్ణ, ఎంపీవో రమేశ్, ఏపీవో రవి, జేఈ మల్లయ్య, ఎస్సార్పీ ప్రదీప్ కుమార్, పీఆర్ ఏఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

వ్యాపారులను ఇబ్బంది పెట్టొద్దు

గోదావరిఖని, అక్టోబర్ 28: అభివృద్ధి, సుందరీకరణ పేరిట చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టొదని, సింగరేణి సంస్థ చిరు వ్యాపారులకు న్యాయం జరిగేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ కోరారు. బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడార